క్లుప్తంగా

యువత రక్తదానం



రక్తదానం చేస్తున్న దాతలు

విజయనగరం టౌన్: అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రమణ స్వామినాయుడు ఆధ్వర్యంలో సినీనటుడు రామ్‌చరణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం న్యూలైఫ్ బ్లడ్ బ్యాంక్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్త దాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 32 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు జిల్లా మెగా ఫ్యామిలీ సంస్థ అధ్యక్షుడు రామ్‌కీ తెలిపారు. కార్య క్రమంలో నానాజీ, రంగ, కట్టారమేష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల నియమావళి అమలు చేయాలి



సతివాడ గ్రామ సచివాలయంలో సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ

నెల్లిమర్ల రూరల్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని ఎంపీడీఓ గిడితూరి రామారావు సూచించారు. మండ లంలోని సతివాడ, తంగుడుబిల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఎంసీసీ అమలుపై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో క్షేత్ర స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, చిత్ర పటాలు లేకుండా చూసుకో వాలని సూచించారు. ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించి, ఓటింగ్ శాతం పెంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఆర్టీసీ ఈయూ నూతన కార్యవర్గం



నూతన కమిటీగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణారావు, జిల్లా కార్యదర్శి జి.రవికాంత్

విజయనగరం అర్బన్: ఏపీపీటీడీ ఆర్టీసీ ఎం ప్లాయిస్ యూనియన్ (ఈయూ) జిల్లా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పలి శెట్టి దామోదరరావు పర్యవేక్షణలో అమర్ భవ నంలో మంగళవారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా కె.కృష్ణారావు (ఎస్.కోట డిపో), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీవీకేఎస్ నారాయణ, జిల్లా కార్యదర్శిగా జి.ర వికాంత్, కోశాధికారిగా సీహెచ్ పట్నాయక్‌తో పాటు మరో ఆరుగురి సభ్యులను ఎన్నుకు న్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి, జోనల్ కార్యదర్శి బి.కృష్ణమూర్తి, జోన్ నాయ కులు కె.వి.రమణ, ఎం.సత్యవతి, బి.జనా ర్దనతో పాటు ఉమెన్ కమిటీ జిల్లా నాయకు రాలు డి.అరుణ పాల్గొన్నారు.

28న తోటపల్లి హుండీల ఆదాయం లెక్కింపు

గరుగుబిల్లి: తోటపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాల్లోని హుండీల ఆదాయాన్ని ఈనెల 28న లెక్కిస్తామని ఈఓ వి.వి.సూర్యనారాయణ మంగళవారం తెలిపా రు. దేవస్థానం ఉన్నతాధికారులు, గ్రామపెద్ద లు, భక్తులు, దాతల సహకారంతో హుండీల ఆదాయం లెక్కింపు నిర్వహిస్తామన్నారు. లెక్కింపులో పాల్గొనే భక్తులు పంచి, కండువా ధరించి ఉదయం ఆలయానికి వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

రక్తదాన శిబిరం

చీపురుపల్లి: స్థానిక లయన్స్ క్లబ్‌లో వైశ్య యూత్, మెగా అభిమానులు మంగళవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. బుధవారం సినీనటుడు రామ్ చరణ్ పుట్టిన రోజు సంద ర్భంగా నిర్వహించిన ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ జెడ్‌సీ బెల్లాన వంశీకృష్ణ ప్రారంభించారు. మెగా అభిమానులు 25 మంది రక్త దానం చేశారు. ఎస్.వి.జి.శ్రీనివాసరావు, కింతలి మధు, రమణ, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గరిష్ట వేతనం అందేలా పనులు చేయాలి

బొండపల్లి: ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం అందేలా వేతనదారులు కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులను చేయాలని ఎంపీడీఓ ఎస్. హరిహరరావు సూచించారు. మండలంలోని బి.రాజేరు గ్రామంలో చేపడు తున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. వేతన దారుల మస్త ర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో వేతనదారుల కోసం తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయా లని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.

వలంటీర్లను విమర్శిస్తే.. ప్రజా తిరుగుబాటు తప్పదు



ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి

- వలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షాల అక్కసు
- ఐదేళ్లలో పారదర్శక పాలన అందించిన ఘనత వైఎస్సార్‌సీపీదే..
- ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- నగరంలోని 6, 7 డివిజన్‌లలో ఇంటింట ఎన్నికల ప్రచారం

విజయనగరం: వలంటీర్లను విమర్శించినా.... హేలన చేసినా వారి ద్వారా సేవలు పొందిన ప్రజలు సైతం తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి హెచ్చరించారు. లంచం తీసుకోకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలన సాగిస్తుంటే, దానిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు వారికి సంబం ధించి అనుకూల మీడియా సహకారంతో వలంటీర్ వ్యవస్థపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గడిచిన ఐదేళ్ల పాలనలో ఎక్కడైనా.. ఎవ్వరైనా లం చాలు ఇచ్చినట్‌లైతే వైఎస్సార్ సీపీకి ఓటు వేయొద్దని స్పష్టం చేశారు. నగరంలోని 6, 7 డివిజన్ పరిధిలో గల నాగవంశపువీధిలో ఇంటిం టికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపర్చిన ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు. గత టీడీపీ పాలనతో పోల్చుకుంటే సామాన్య ప్రజలంతా సంతోషంగా జీవించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని చెప్పారు. ప్రజలకు చేరువైన వలం టీర్ వ్యవస్థపై ప్రతిపక్షాలు విష ప్రచారం చేస్తు న్నాయని దుమ్మెత్తి పోశారు. శ్రీకాళహస్తి నుంచి పోటీ చేస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి అభ్యర్థి వలంటీర్‌లను టెర్రరిస్టులుగా, జీహాదీలుగా వక్రీకరిస్తూ చేసిన వాఖ్యలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కరోనా వంటి విపత్కర సమయంలో వలంటీర్‌లు అందించిన సేవలు రాష్ట్ర ప్రజలంతా మర్చిపోలేరన్న విషయాన్ని గుర్తించుకో వాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో ప్రకటిస్తే ఇతర రాజకీయ పార్టీల మేనిఫె స్టోలు గాలిలో కలిసిపోవటం ఖాయమని కోలగట్ల అన్నారు. టీడీపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతివ్వండి

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మద్దతివ్వాలని కోలగట్ల కోరారు. ప్రజల ఆదరాభి మానాలు పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి హయాంలో ఎమ్మెల్యేగా పని చేయటం గర్వంగా ఉందన్నారు. గడిచిన 5 ఏళ్లలో విజయన గరం నగర రూపు రేఖలు మారేలా అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టామన్నారు. మరో సారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ సంగంరెడ్డి బంగారునాయుడు, 5వ డివిజన్ కార్పొరేటర్ గాదం మురళి, 6వ డివి జన్ కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, 7వ డివిజన్ కార్పొరేటర్ పొంతపల్లి మాలతి, మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్యప్రభావతి, వైఎస్సార్‌సీపీ జోనల్‌ఇన్‌చార్జిలు బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, యాదవ సంఘం నాయకులు గదుల సత్యలత తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరస్వామికి విశిష్ట పూజలు



విశ్వేశ్వరస్వామికి యాగం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే శ్రీ విమర్శ ప్రకాశ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని భక్తులు దర్శించి, తరించాలని ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరిచర్ల జగదీశ్వరి కోరారు. స్థానిక పులిగెడ్డవారివీధిలో వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన స్వామి వారి ఆలయంలో మం గళవారం విశిష్ట పూజలు చేశారు. స్వామివారికి హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చింతలు తీర్చే విశ్వేశ్వరస్వామిని దర్శించి, పూజలు నిర్వహించిన వారందరికీ సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి నిర్వహించే పూజల్లో పాల్గొ నడం ఆనందదాయకమన్నారు. ఆలయ అభివృ ద్ధికి దాతలు మరింతగా సహకరించాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్.నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

పైడితల్లి చరితం అమోఘం



ఆధ్యాత్మిక ప్రసంగం అందజేస్తున్న మానాప్రగడ సాహితీ

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవ ల్లి చరిత్ర విన్నా, చదివినా ఆద్యంతం శుభకరమని, ఆ చల్లనితల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపైనా ఉం టాయని ప్రముఖ ఆధ్యాత్మిక శిరోమణి మానాప్ర గడ సాహితీ పేర్కొన్నారు. స్థానిక మూడులాంతర్లు వద్దనున్న చదురుగుడి ప్రాంగణంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె భక్తులనుద్దేశించి మాట్లాడుతూ సిరుల తల్లి శ్రీ పైడి తల్లి అమ్మవారు రాజుల ఇలవేల్పుగా, ఉత్తరాంధ్ర ప్రజల కొంగుబంగారు తల్లిగా కొలువై, తన భక్తు లను కంటికి రెప్పలా కాపాడుతున్నారన్నారు. ఆమె దివ్యాశీస్సుల కోసం భక్తులు తండోపతండాలుగా తరలివస్తుండడం ఆనందకరమన్నారు. ఆలయ ఈఓ డీవీవీ ప్రసాదరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నృత్యకళాకారిణి కల్పన శిష్య బృందం చేసిన నృత్యప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. పైడిమాంబ కళాపీఠం వ్యవస్థా పక అధ్యక్షుడు ఆర్.సూర్యపాత్రో, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి నిర్మాణ పనులు



సతివాడ జంక్షన్ సమీపంలో చురుగ్గా కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని నెల్లిమర్ల – రణ స్థలం ప్రధాన రహదారిలో పక్కా రహదారి నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఎంబేరేయ గుల్ల సమీపంలో ఉన్న తోటపల్లి కెనాల్ కాలువ నుంచి వల్లూరు గెడ్డ వరకు సుమారు రూ.2.85 కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయి. శ్రీకా కుళం – విజయనగరం రెండు జిల్లాలను కలిపే ప్రధాన రహదారి కావడంతో ఈ రహదారిలో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. వాస్తవానికి 2013లోనే రహదారి నిర్మాణానికి నిధులు మంజూ రైనప్పటికీ అప్పటి పాలకులు దృష్టి సారించకపోవ డం.. ఆ తరువాత ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించడంతో శిథిలమైన రహదారిలోనే ప్రయాణాలు చేస్తూ వాహన చోదకులు తీవ్ర అవ స్థలు ఎదుర్కొనే వారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన రహదారులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో ఈ రహదారికి మహర్దశ పట్టింది. పనులు దాదాపు పూర్తి కావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా తమ్మాపురం జం క్షన్ నుంచి టొంపలపేట జంక్షన్ వరకు రహదారి విస్తరణ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయని అధికారులు తెలిపారు.

ఓటు వేయడం మన బాధ్యత

- అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్



మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్

విజయనగరం అర్బన్: ఓటు వేయడం ప్రతిఒక్కరి బాధ్యతని అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా హిజ్రాలకు మంగళవారం ఓటరు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెం ట్ కలెక్టర్ మాట్లాడుతూ మన పాలకులను మనమే ఎంచుకునే గొప్ప అవకాశాన్ని ఎన్నికలు కల్పిస్తాయ ని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమారు 97 కోట్ల మంది ఓటర్లు ఉన్న భారత దేశం లో ఎన్నికలు గొప్ప ప్రజాస్వామ్య క్రతువుగా పేర్కొ న్నారు. భారత పౌరులంతా తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఒక్క ఓటు కూడా వృథా కాకూడదని కోరారు. ఎన్నికల కమి షన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వివిధ సదుపాయాలు కల్పించామన్నారు. ఫిర్యాదులు, వినతుల కోసం వివిధ రకాల యాప్‌లు అందుబా టులో ఉన్నాయని చెప్పారు. ఫిర్యాదు ఇచ్చిన 100 నిముషాల్లోనే చర్యలు తీసుకుంటామన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సం చాలకులు డాక్టర్ జగదీష్, మున్సిపల్ సహాయ కమిషనర్ తిరుమలరావు, స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి.శ్రీనివాసరావు, స్వీప్ రిసోర్స్/పర్సన్ పద్మనాభం, హెల్పింగ్‌హ్యాండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండబాబు తదితరులు మాట్లాడారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

29న జాబ్ మేళా

శృంగవరపుకోట: స్థానిక ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ లాబొరేటరీస్‌లో ఉద్యోగాలకు 2023–24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, లేదా బైపీ సీ పూర్తి చేసిన వారు అర్హులని, శ్రీకృష్ణ ఫార్మాసూ టికల్స్‌లో ఉద్యోగాల కోసం 2019–2024 మధ్య డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఇం టర్వ్యూలకు హాజరవ్వాలనుకునే వారు 29వ తేదీ ఉదయం 10గంటలకు తమ విద్యార్హత ధ్రువపత్రా లు, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోల తో హాజరు కావాలని సూచించారు.

'అల్లర్లకు పాల్పడి జీవితాలు పాడు చేసుకోవద్దు'

నెల్లిమర్ల రూరల్: ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో అల్లర్లకు పాల్పడి బంగారు జీవి తాన్ని పాడు చేసుకోవద్దని సీఐ బి.వెంకటేశ్వర రావు సూచించారు. మండలంలోని ఒమ్మి, అలుగోలు గ్రామాల్లో ప్రజలకు మంగళవారం రాత్రి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత మైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలన్నారు. ముఖ్యంగా యువత రాజకీయ అల్లర్లకు పాల్పడవద్దని హితవు పలికారు. ఒకసారి కేసు నమోదైతే భవి ష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధు లకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రామగణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

విజయనగరం క్రైమ్: గాజులరేగ శివారు ప్రాం తంలో మంగళవారం పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని టూటౌన్ పోలీసులు అదు పులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.15వేల 15ల నగదును, అదేవిధంగా అశోక్ నగర్‌లో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 3వేల 410 నగదు స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ కోరాడ రామారావు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

విజయనగరం క్రైమ్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో మంగళవారం ఇద్దరు వ్యక్తులు మద్యం అక్రమంగా తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ సాగర్‌బాబు, సిబ్బంది ఇచ్చిన సమాచారంతో వన్‌టౌన్ ఎస్ఐ నవీన్ పడాల్ ఇద్దరిని అదుపులోకి తీసుకుని నుంచి 113 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసు కున్నారు. టూటౌన్ పరిధిలో వైఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన ఒకరిని అదుపులోకి తీసుకుని అతని నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ కోరాడ రామారావు తెలిపారు.

మే 1 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- ఈ నెల 30లోగా శిబిరాల నిర్వహణకు ప్రతిపాదనలు ఆహ్వానం
- జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు



విజయనగరం: విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికితీసేం దుకు ఏటా నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరా లను ఈ ఏడాది మే1 నుం చి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వర రావు మంగళవారం తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే శిబి రాల్లో పాల్గొనేందుకు 8 నుంచి 14 సంవత్స రాలలోపు వయస్సు గల బాల, బాలికలు అర్హులుగా పేర్కొన్నా రు. వివిధ క్రీడాంశాల్లో క్రీడా శిబిరాల నిర్వహణకు ఆసక్తి గల క్రీడా సం ఘాలు, స్వచ్ఛంద సంస్థలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు, కోచ్‌లు ఈనెల 30వ తేదీలోగా ప్రతిపాదన లు అందజేయాలని కోరారు. ఆసక్తి గల నిర్వాహకు లు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య రాజీవ్ క్రీడా మై దానం ప్రాంగణంలో జిల్లా క్రీడాప్రాధికార సం స్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచిం చారు. మరిన్ని వివరాలకు సెల్: 8074116276, 9491767327 నంబర్ల ను సంప్రదించాలని కోరారు.

అమ్మవార్ల జాతరకు పోటెత్తిన భక్తులు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

- కనకదుర్గ, పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు

భోగాపురం: మండలంలోని భోగాపురం, పోలిపల్లి గ్రామాల్లో కనకదుర్గమ్మ, పైడితల్లి అమ్మవారి జాత రలు మంగళవారం ఘనంగా జరిగాయి. రెండో రోజు అమ్మవార్ల దర్శనానికి భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. అమ్మవారికి ప్రభలు, పసుపు కుం కుమలు, చీరలు, ఘటాలతో మొక్కులు చెల్లిం చారు. 2000 సంవత్సరం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు టి.అప్పలరాజు, ప్రసాద్, బొల్లు పరమేష్, కె.శ్రీను, ప్రకాశ్, ఎ.అపర్ణ, జె.కళ్యాణి (36 మంది) భక్తులకు మజ్జిగ, పులిహోరాలతో పాటు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీఐ రవి కుమార్, ఎస్ఐలు సూర్యకుమారి, తాతారావు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సతీసమేతం గా కనకదుర్గమ్మ, పైడితల్లి అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రోతు వెంకట రమణ, పతివాడ రామకృష్ణ, పడాల భానుప్రకాశ్, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, ఊడికల గురువులు, మాధవరావు, పిడుగు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు

విజయనగరం అర్బన్: ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్‌లో వివిధ రకాల బకాయిలను ఈ నెలాఖరులోగా విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర కార్యదర్శి రామునాయుడు డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావే శంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 31వ తేదీలోగా ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకా యిలు విడుదల చేయాల్సి ఉందన్నారు. సంఘం జిల్లా ప్రభారీ ముగడ రమణ మాట్లాడుతూ దేశ భక్తి, జాతీయ వాదం ప్రాతిపదికగా ఉపాధ్యా యులు పని చేయాలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి వీవీజే సుబ్రహ్మ ణ్యం, కమిటీ ప్రతినిధులు వెంకటనాయుడు, కిరణ్ కుమార్, సాయికుమార్, నారాయణరావు, పద్మలత, ప్రసాద్, గణపతిరావు తదితరులు పాల్గొ న్నారు.

చిరు వ్యాపారికి పెద్ద సాయం



సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

విజయనగరం: కష్టంలో ఉన్నవారిని అక్కున చేర్చుకుని చేతనైనంత సాయం చేయడమే జిల్లా ఆర్యవైశ్య మిత్రుల గ్రూప్ లక్ష్యమని గ్రూప్ అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ అన్నారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద మంగ ళవారం జరిగిన సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ జామి మండలం రామభద్రపురంలో చిరు వ్యాపారం చేస్తూ జీవిస్తున్న తెలగంశెట్టి సత్యనారా యణ దంపతులు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం లో గాయపడ్డారు. తీవ్ర గాయాలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున ఆ కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రూప్ సభ్యుల సహకారంతో వైద్యం కోసం లక్షా 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందిం చారు. జిల్లా ఆర్యవైశ్య మిత్రులు రూ.45వేలు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రూ.75 వేలు సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మిత్రుల గ్రూప్ కార్యదర్శి డిమ్స్ రాజు, సముద్రాల నాగరాజు, వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ ఆత్మకూరి సాంబమూర్తి, గుంపిన నారాయణరావు, బిపిఎస్.రామయ్య, కుమ్మరిగుంట శ్రీనివాసరావు, తీగెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంపై సమగ్ర విచారణ



జొన్నాడ వైద్యారోగ్య శాఖ సబ్‌సెంటర్‌కు ఆనుకుని వివాదాస్పద నిర్మాణం

డెంకాడ: జొన్నాడ గ్రామంలో ఉన్న వైద్య ఆరోగ్య ఉప కేంద్రానికి అనుకుని ఉన్న స్థలంలో అదే గ్రామానికి చెందిన త్రిపురగిరి శ్రీరాములు నాయుడు నిర్మాణం చేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపాలని కోరుతూ మోపాడ పీహెచ్‌సీ వైద్యాధికారులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దశాబ్దాల క్రితం ఇక్కడ సబ్‌సెంటర్ నిర్మాణం చేశారు. ఈ మధ్య కాలంలో త్రిపురగిరి శ్రీరాములునాయుడు సబ్‌సెంటర్‌కు ఆనుకుని ఉన్న స్థలంలో నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో స్థానిక వైద్య సిబ్బంది ప్రశ్నించగా, శ్రీరాములనా యుడు ఇది తన స్థలమని పేర్కొన్నాడు. దీంతో వైద్యాధికారులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో తాత్కాలికంగా పనులు నిలిపివే శారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి సమస్య పరి ష్కరించాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నూకరాజు

నెల్లిమర్ల: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేం దుకు అన్ని పార్టీలు సహకరించాలని ఈఆర్‌ఓ ఎం .నూకరాజు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో ఈఆర్‌ఓ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఎన్నికల కమి షన్ విడుదల చేసిన నిబంధనలు తూచ తప్పకుం డా పాటించాలని, కోడ్ ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అలాగే అనుమతి లేకుండా ప్రచార కార్యక్రమాలు, ఊరేగిం పులు చేయరాదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు జరుగుతుందని అన్నారు. సమావేశంలో ఏఆర్‌ఓ డి.ధర్మరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు సముద్రపు రామారావు, బూర సత్యనారాయణ, కారుకొండ హరీష్, మిగతా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు వ్యక్తిత్వ వికాసం కీలకం



సదస్సులో మాట్లాడుతున్న సత్యనారాయణ

విజయనగరం అర్బన్: విద్యార్థి దశ నుంచి వ్యక్తిత్వ వికాసం బాగుంటే లక్ష్య సాధనకు అవకాశాలుం టాయని విశాఖ వేదాంత ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాప కులు ఎస్‌వీ సత్యనారాయణ అన్నారు. స్థానిక సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 'పర్సనాలిటీ డెవల ప్‌మెంట్' అనే అంశంపై మంగళవారం నిర్వహిం చిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి మనసును మంచి మార్గాల వైపు తీసుకెళ్లడంపై కేంద్రీకరించాలని సూచిం చారు. అనంతరం ముఖ్యఅతిథిని ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ సాయిదేవమణి, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.